RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 ఆదివారం 03 నవంబర్ 2024

Digital Edition

# తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజుల...



మన సాక్షి గొంతుక డెస్క్ పోరాడి సాధించుకొని పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజాస్వామిక తెలంగాణలో మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయని 'ఎక్స్' వేదికగా అన్నారు.పోరాడి సాధించుకొని పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు.. హక్కులను అడిగితే బెదిరింపులు.. పోరాడితే సస్పెన్షన్లు.. ఇది నియంతృత్వ రాజ్యం.. నిర్బంధాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం. పోరాటం తెలంగాణకు కొత్తకాదు.. ఈ మట్టి పొత్తిళ్ళలో పోరాటం ఉన్నది. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్నిఎదురిస్తాం..ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతాం"అనిపేర్కొన్నారు.పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనేపోరాటంఉన్నదని తెలిపారు. ఆసహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు."పోరాడి సాధించుకొని..పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి..ప్రజాస్వామిక తెలంగాణలో..మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయి..ఇందిరమ్మ రాజ్యంలోప్రశ్నిస్తే కేసులు%ౌ%హక్కులను అడిగితే బెదిరింపులు..పోరాడితేసస్పెన్షన్లు%ౌ%ఇది నియంతృత్వ రాజ్యం%ౌ%నిర్బంధాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం..పోరాటంతెలంగాణకుకొత్తకాదు..ఈ మట్టి పొత్తిళ్ళలో పోరాటం ఉన్నది అన్నారు.



# యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలి..

**మన సాక్షి గొంతుక డెస్క్**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైఎస్ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు.వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# మోడీ గారూ మీరు చెప్పేవన్నీ అబద్ధాలే....



మన సాక్షి గొంతుక డెస్క్ ప్రధాని మోడీ కి సీఎం రేవంత్ ట్వీట్ సంచలనంగా మారింది. మా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు.. అవాస్తవాలు ఉన్నాయని ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన డిసెంబర్ 7, 2023 నుండి తెలంగాణలో దాదాపు దశాబ్దం పాటు బీఆర్ఎస్ దుష్పరిపాలన తర్వాత రాష్ట్రమంతా ఆనందం ,ఆశలు వెల్లువెత్తాయని తెలిపింది. మేము బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే తెలంగాణ ప్రభుత్వం తన మొదటి మరియు రెండవ వాగ్దానాన్ని అమలు చేసిందన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ విడుదల చేశామన్నారు. గత 11 నెలల్లో తెలంగాణలోని మా సోదరీమణులు.. తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్లకు పైగా ఉచిత బస్సు యాత్రలను చేపట్టారన్నారు. ఒక సంవత్సరం లోపు రూ. 3,433.36 కోట్లు ఆదా చేశారన్నారు.మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతే రాజు (తెలంగాణలో రైతు రాజు)కి భరోసా ఇస్తూ భారతదేశంలోనే అతిపెద్ద రాష్ట్ర స్థాయి రైతు రుణమాఫీని అమలు చేసామని తెలిపారు. రూ. 22 లక్షల 22 వేల మంది రైతులు (22,22,365) ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా ఉన్నారు..రాజులా జీవిస్తున్నారని తెలిపారు. రూ. 2,00,000 వరకు ఉన్న రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయన్నారు. 25 రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.18,000 కోట్లు జమ చేశామన్నారు. మహిళలు తమ ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ను పొందడం వల్ల మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ల ధరలు ఎక్కువగా ఉంటే.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం 500 రూపాయలకే సిలిండర్ను పొందుతున్నందుకు వారు సంతోషిస్తున్నారని తెలిపారు. మా హయాంలో ఇప్పటి వరకు, 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్లు జరిగాయన్నారు. దశాబ్ద కాలంగా విఫలమైన పరీక్షలు, మా యువతకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్మెంట్ డ్రైవ్ను నిర్వహించింది మరియు అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోందన్నారు.

# వెలుగు కాదు నింపేది చీకట్లే..



మన సాక్షి గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వంలాంఛనంగా ప్రారంభించిన మూడు ఉచిత గ్యాస్సిలిండర్ల పథకంపై ఏపీసీసీ చీఫ్వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్... విద్యుత్ సర్దుబాటు చార్జీలతో మరోవైపు వాతలు పెడుతోందని మండిపడ్డారు. "ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే" ఇదే మరి అంటూ ఎద్దేవా చేశారు.ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ.2685 కోట్లు ఖర్చు అవుతుంటే... ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ.6 వేల కోట్లు అని అన్నారు. ఇంకా రూ.3 వేల కోట్లు ప్రజలపైనే అదనపు భారం పడుతుంది కదా అని అన్నారు. దీపం - 2 కింద వెలుగులు పక్కన పెడితే.. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లు అంటూ వ్యాఖ్యలు చేశారు.గత వైసీపీ చేసిన పాపమే ఇదని.. ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్సీ తప్ప.. మేము కాదంటూ ప్రభుత్వ పెద్దలు చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదన్నారు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని.. అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు.

# ఐదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డినే



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం కుర్చీ మార్పు వార్తలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు.మంత్రి ఇంకా మాట్లాడుతూ.. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తామన్నారు. గ్రామ సభలు పెట్టి ఇండ్లను మంజూరు చేస్తామని.. నాలుగు విడతల్లో 5 లక్షలు పేమెంట్ చేస్తామన్నారు. ఫౌండేషన్ లెవలు లక్ష, లెంటల్ లెవల్కు 1.25 లక్షలు, స్లాబ్ లెవల్కు 1.75 లక్షలు, పూర్తి అయ్యాక లక్ష చెల్లిస్తామన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం ఉంటుందన్నారు. సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. బీఆర్ఎస్ హయాంలో మంజూరు చేసి నిర్మాణం మొదలు పెట్టిన ఇండ్లకు కూడా సహాయం చేస్తామన్నారు. ఈ నెల 20లోపు ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారుల జాబితాను పంపిస్తాయన్నారు.

# మంత్రుల మాట సద్ది మూట

## అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్



**మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానే నిండా ముంచింది.సీఎం చెప్పిన దొంగ మాటల దారిలోనే మంత్రులు ప్రయాణిస్తున్నారు.దసరా దీపావళి పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తామని మంత్రులు ప్రకటించారు.కానీ అన్ని పిట్టలదొర చెప్పిన మాటల వాలే ఉన్నాయి...వానాకాలం వరి కోత సాగుతున్న రైతుబంధు వెయ్యలేదు 15000 రైతు భరోసా ఇచ్చే ఉసే లేదు.కనీసం పండిన పంట కొనుగొలు చేయడం లేదు...అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ మాఫీ ఆచూకీ లేకుండా పోయింది..కల్లాల్లో మార్కెట్ యార్డలో ధాన్యం తడిసి ముద్దాయినా రైతు కన్నీళ్లు పెడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు మంత్రులకు ఆలోచన లేకుండా పోయింది....పంటకు 500 బోనస్ ఇస్తామన్నది దేవుడు ఎరుగు కాని రైతుల పండించిన పంటని కొనుగోలు చేయాలని అదేవిధంగా 6 గ్యారంటీలను అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పటికైనా నిద్ర లేచి ప్రజలకు చెప్పిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము.లేనియెడల రైతులతో మరియు 6 గ్యారంటీలకు అర్హతులైన ప్రజానీకంతో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించి మీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామని అశ్వాపురం మండల బి పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ తెలియజేశారు.

## కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, ఎంపీ అరుణమ్మను దీపావళి

# శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, మెదక్ ఎంపీ





రఘునందన్ రావుని, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డిని, ఈటెల రాజేందర్ గారిని వారి స్వగృహాలలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి, బోయ అశోక్, గడ్డమీది రాజు, అత్తపూర్ మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, అనేమోని కృష్ణ, కుమ్మరి మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు...

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుంది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది
- సమగ్రమైన కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుంది
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు



మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన సమగ్ర కులగణన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేశ్, బొజ్జ పవన్, సుప్రబాత్, గంగా నరేందర్, రాజిరెడ్డి, పేరూర్ శంకర్, శ్రీనివాస్ చౌదరి, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేఖర్, శమీ, బొద్దులు రుక్మిణి క్రిష్ణ, విజయలక్ష్మి, మందుగుల గంగాధర్, బోయని అరుణ, పరుశురాం గౌడ్, తాహేర్, ఉమర్, మహేశ్ గౌడ్, వెంకట్ గౌడ్, రాంచందర్ గౌడ్, అశోక్, లక్కరు శ్రీనివాస్, శ్రీకాంత్, హాపీజ్ మోల్సాబ్, దాయర రవి, గూడూరి అరవింద్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతందని ఆయన అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన కులగణన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బహీన వర్గాల అండగా ఉంటుందని, సోనియా గాంధీ, రాహూల్ గాంధీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ లు కులాల వారీగా విడిపోవద్దని, అలా జరిగితే బీసీ ల ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ లు ఐక్యతతో ఉంటేనే బీసీ లకు అన్ని అవకాశాలు దక్కనున్నాయని ఆయన పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో సొంతగా బోర్లను వేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అధికారంలో లేకున్నా కూడా గ్రామాల్లో సర్పంచ్ లను, ఎంపీపీ లను, జడ్పిటీసీ లను గెలిపించుకున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల విభజన జరిగింది కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే తప్ప అభివృద్ధి కోసం కాదు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో పథకాలను ఇవ్వలేదని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఆలోచన అందరికీ అందే విధంగా పద్ధతి ప్రకారం చేస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇప్పటి వరకు అందరికీ అందలేదని, రాహూల్ గాంధీ, సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వున్నారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి పెట్టిందని ఆయన ఎద్దేవ చేశారు. పార్టీ నీ బీసీ లు కాపాడండి అప్పుడు బీసీలకు కాంగ్రెస్ పార్టీ కాపాడుకుని అవకాశాలు ఇస్తుందని సూచించారు. బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు.

## సదర్ పండుగకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య

# యాదవ్కు ఆహ్వానం

**మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జరుగుతున్న సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని యాదవ్ సదర్ ఉత్సవాల కమిటీ ఆకాంక్షించింది. ఈ సందర్భంగా, సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డంగు శ్రీనివాస్ యాదవ్, నడికుడా యాదగిరి యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సదర్ పండుగ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే భక్తి శ్రద్ధలతో జరుపుకునే ప్రత్యేక పండుగ అని వివరించారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ అనంతరం జరిగే ఈ ఉత్సవాలలో షాద్ నగర్ నియోజకవర్గంలోని యాదవులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# కుల గణనకు అందరు సహకరించాలి: జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు

## గణనతోనే సామాజిక అసమానతలు తొలగింపు సాధ్యం: షాద్ నగర్ఎమ్మెల్యేవీర్లపల్లిశంకర్

రంగారెడ్డి జిల్లా డిసిసి ఆధ్వర్యంలో శంషాబాద్ లో నిర్వహించిన కుల గణన సన్నాహక సమావేశంలో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మరియు ఇతర వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, మరియు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సర్వే చేయనున్నట్లు జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అన్నారు.కుల గణన అమలు విషయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేస్తుందని, ఈ కుల గణనతో వెనకబడిన తరగతుల పరిస్థితుల్లో మార్పు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా

బ్యూరోషాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గతంలో ఎన్నో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మారినప్పటికీ వెనకబడిన వర్గాల స్థితిగతులు మారలేదని, రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, దేశంలో సమూల మార్పు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కుల గణన నిర్వహించడంపై కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు.ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఎప్యూడిఐడిసి చైర్మన్ చల్లా నరసింహా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన అంబారిపేట విద్యార్థిని

మన సాక్షి గొంతుక కథాలాపూర్ నవంబర్ 02: కథలాపూర్ మండలంలోని అంబారిపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని చింత శరణ్య తండ్రి రాజేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా వల్లంపెల్లి లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ అండర్ 14 ఖోఖో విభాగంలో అద్భుతంగా రానించి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయినట్టు పీడీ రాజేష్ తెలిపారు.వీరు నవంబర్ 3,4,5,తేదీలలో కామారెడ్డి లొ జరిగే రాష్ట్ర స్థాయి పొటీలలో పాల్గొంటారు.వీరిని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధా నోపాధ్యాయులు కిషన్ రావు, గ్రామ ప్రజలు మరియు అధ్యాపకా బృందం అభినందించారు.



## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) షాద్ నగర్ నూతన నగర అధ్యక్షులుగా మధుసూదన్, నగర కార్యదర్శిగా నవీన్ నాయక్

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




ఏబీవీపీ షాద్ నగర్ శాఖ నూతన అధ్యక్షుడు మరియు కార్యదర్శిగా మధుసూదన్, నవీన్ నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విద్యార్థులకు ఎటువంటి ఆపద వచ్చినా ముందుంటూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడాలని మరియు విద్యతో పాటు దేశ అభివృద్ధిలో కూడ భాగస్వామ్యంకావాలని పిలుపునిచ్చారు.ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీలో 5 మంది విద్యార్థులతో ప్రారంభమై, ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంస్థగా స్థిరపడింది. ఏబీవీపీ కార్యకర్తలు ఎటువంటి స్వార్థం లేకుండా సేవ చేయాలని, విద్యారంగంలో మరియు సమాజంలో జరిగే అన్యాయాలపై అలుపెరుగని పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 2024-2025 సంవత్సరానికి షాద్ నగర్ శాఖ నూతన నగర అధ్యక్షుడిగా మధుసూదన్, నగర కార్యదర్శిగా నవీన్ నాయక్, నగర ఉపాధ్యక్షులుగా సాయి కుమార్, అక్షయ్, జగదీశ్, దీపక్, సంయుక్త కార్యదర్శులుగా విజయ్, సాయి కిరణ్, లోకేష్, నవీన్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ రాజేందర్, హాస్టల్స్ కన్వీనర్ విష్ణు, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ మహేందర్, ఆర్‌కెఎం కన్వీనర్ పవణ్, ఖేల్ కన్వీనర్ జశ్వంత్, మీడియా కన్వీనర్ అనురాగ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మన సాక్షి గొంతుక కోరుట్ల నవంబర్ 02: కోరుట్ల మండలంలోని ఐలాపూర్ చిన్నమెట్టుపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు పరామర్శించారు.ఐలాపూర్ గ్రామానికి చెందిన జౌడీ లింగారెడ్డి అత్త పన్నాల లింగారెడ్డి తోట్ల మహేష్ కోటగిరి చంద్రమౌళి గోపిడి నారాయణ ల మాతృ మూర్తులు ఇటీవల మరణించగా శని వారం జువ్వాడి కృష్ణారావు వారి వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నక్క సుధీర్ ముక్కెర రాజేష్ ఎల్లేటి పుల్లారెడ్డి గడ్డం హనుమక్క కరిపెల్లి అజయ్ చింతకుంట సంజీవరెడ్డి కురుమ తిరుపతి ఏలేటి జలపతి రెడ్డి తోట్ల మహేష్ దయతి ప్రకాష్ రాఘవరెడ్డి అదీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నీటి కొరతను తీర్చిన రేగుంట గ్రామస్తులు



మన సాక్షి గొంతుక మల్లాపూర్ నవంబర్ 02: మల్లాపూర్ మండలంలోని రేగుంట ప్రభుత్వ పాఠశాలలో ఫిల్టర్ వాటర్ మెషిన్ పాడై పోయి మరియు రిగ్గు మోటార్ చెడి పోవడంతో త్రాగడానికి, వాష్ రూమ్ ఇతర అవసరాలకు నీరు లేక ప్రాథమిక పాఠశాల మరియు హైస్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న విషయాన్ని తెలుసుకున్న కొద్ది మంది గ్రామస్తులు విరాళాలు సేకరించి,రిగ్గు బండి తెప్పించి రిగ్గు రిపేర్ చేపించి,ఫిల్టర్ వాటర్ మెషిన్ బాగు చేపించి పైప్ లైన్ నల్ల కలెక్షన్ లు బాగు చేపించి ఇరవై ఒక్కవేల రూపాయలు ఖర్చు చేసి శనివారం విద్యార్థులకు నీటి సౌకర్యాన్ని కల్పించి పాఠశాల విద్యార్థులకు నీటి కొరతను తీర్చారు..

స్కూల్లో విద్యార్థుల సమస్యలు తెలిపి సహకరించాలని ఒక మాట చెప్పగానే స్పందించి విరాళాలు అందించిన దాతలకు పేరు పేరునా టీవిఎస్.వి జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గనవేని మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలకు ఎలాంటి అవసరాలు ఉన్న ఇక ముందు కూడా గ్రామస్తులందరం ఐకమత్యంతో సహకారం అందించి అండగా నిలుస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో విరాళాలు అందిం చిన దాతలు,గ్రామస్తులు పడిగేల నరేష్, పిప్పేర రమేష్, చిలువేరీ అశోక్ ,హబీబ్,గౌతమ్,ప్రధానో పాధ్యాయులు రాజు,శంకర్ బాబు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానవ సేవలో చరిత్ర సృష్టిస్తున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

మన సాక్షి గొంతుక,/ రంగారెడ్డి జిల్లా బ్యూరో



జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు నాలుగేళు పూర్తిచేసుకున్న ఈ సందర్భంగా, ఈ ట్రస్టు చేసిన విశేష సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకోవడం ఆనందదాయకం. "మానవ సేవే మాధవ సేవ" అని నమ్ముకున్న ట్రస్టు, మొదటి నుంచే పేదల పట్ల దృఢ సంకల్పంతో ముందుకు సాగింది. ట్రస్టు చేసిన కృషిని ఇక్కడ విడమరచి చూద్దాం:కరోనా సేవలు:మొదటి విడత: లాక్‌డౌన్ సమయంలో కడ్తాల్ మండలంలో 4200 డ్రైవర్ కుటుంబాలకు నిత్యావసరాలు, శానిటైజర్లు, మాస్కులుఅందించి 42 లక్షలు ఖర్చు చేసింది.రెండో విడత: కరోనా రెండో విడతలో పేషెంట్ల ఇండ్లకు స్వయంగా వెళ్లి ధైర్యం నింపి, వారికి మెడిసిన్ కిట్లు, ఆహార సామగ్రి పంపిణీకి 20 లక్షలు వెచ్చించింది.ప్రచార రథం: ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలో మూడు నెలలు ప్రచార రథం నిర్వహించి 2 లక్షలు ఖర్చు చేసింది.ఆరోగ్య సేవలు:కడ్తాల్ మండలంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, పేదలకు ఉచిత మందులు, పోలీసు సిబ్బందికి శానిటైజర్లు, మాస్కులు అందించడం కోసం 3.5 లక్షలు ఖర్చు చేసింది.క్రీడా ప్రోత్సాహం:గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ఉద్యోగులు, పోలీసులు పాల్గొనడం ఈ పోటీల విశేషతగా నిలిచింది.నివాస నిర్మాణం:అకాల వర్షాలతో ఇళ్లు కూలిపోయిన పేదలకు ఆర్థిక సాయం అందించి, ఒక నిరుపేద కుటుంబానికి 10 లక్షలతో ఇల్లు నిర్మించింది.విద్యాదానం:నిరుపేద విద్యార్థులకు పూర్తి విద్య ఖర్చు భరిస్తూ, విదేశాల్లో చదువుకునేందుకు సహాయం అందించింది. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, స్వెటర్లు అందించింది.వివాహ సాయం:పేదింటి ఆడపిల్లలకు వివాహ సాయం అందిస్తూ, 20 వేల రూపాయలు మరియు పట్టుచీర అందజేసింది.మరణించిన వారి కుటుంబాలకు సాయం:కడ్తాల్ మండలంలోని పేద కుటుంబాలకు 4 సంవత్సరాల కాలంలో కోటి రూపాయలు సాయం అందించింది.

నిత్య అన్నదానం:రోజువారీ రైతులు, పేదవారి కోసం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ నెలకు 1.5 లక్షలు ఖర్చు చేస్తోంది.వృద్ధుల కోసం దుప్పట్లు పంపిణీ:చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడానికి మూడు లక్షలు ఖర్చు చేసింది.దేవాలయాలకు విరాళాలు:దేవాలయాల బ్రహ్మోత్సవాలు, అన్నదానం వంటి కార్యక్రమాలకు 10 లక్షల విరాళాలు అందించింది.

ఈ నాలుగేళ్లలో రూ.4 కోట్ల సేవా కార్యక్రమాలు చేసి, పేదల మద్దతుదారు, సహాయకారిగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిలిచింది.


## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

## రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు

## ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని,ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు.సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్,ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని,కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు.జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని,వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని,జీఓ 27 పై చర్చించాలని,రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని,ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,సివిల్ సప్లై,మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.






## బీసీల బహిరంగ విచారణ లో విశ్వబ్రాహ్మణులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నుండి బీసీ ల రిజర్వేషన్ల కొరకు దామాషా ను ఖరారు చేసే అంశంపై జిల్లా బీసీల బహిరంగ విచారణకు హనుమకొండ కలెక్టరేట్ ఆఫీస్ కు జిల్లా విశ్వబ్రాహ్మణులు వెళ్ళారు.జనగామ బీసీ కులమైన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ పంచదాయి సమస్యలను జిల్లా మాతృ సంఘం అధ్యక్షులు నారోజు రామేశ్వర చారి ఆధ్వర్యంలో,కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు దిగోజు సాంబయ్య చారి,స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఆకోజు ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి పొన్నాజు రతన్ కుమార్,ఇత్తడి పారిశ్రామిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలూరి మల్లికార్జునా చారి,రాగి వైకుంఠ చారి,కమ్మరి వడ్రంగి పంచరి శిల్పి స్వర్ణకార చేతులతో పై కులవృత్తుల సమస్యలను లెటర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ బి.నిరంజన్,బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ కి విశ్వబ్రాహ్మణ సమస్యలపై మెమోరాండం అందజేశారు.ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకమండలి ఏర్పాటు చేసి,ఆ వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న వారికి 5 వేల రూపాయల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని, బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు 5 లక్షలు ఇప్పించాలని,ఇల్లు లేని నిరుపేద విశ్వబ్రాహ్మణులకు ఇళ్ల స్థలాలు ఇల్లు కట్టించి ఇవ్వాలని,ఉచితంగా కరెంటు ఇవ్వాలని జనగామ జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల భూమి విశ్వబ్రాహ్మణ మినీ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా

# ఆధ్వర్యంలో బీసీ కమిషన్ కి వినతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యం లో తెలంగాణ రాష్ట్రం లో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషా ఖరారు చేసే అంశం పై బీసీకమిషన్ కి సూచనలు విజ్ఞప్తి తెలియజేస్తూ బహిరంగ విచారణ కు బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని,బీసీలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారు కాబట్టి అన్ని విధాల బలోపేతానికి కృషి చేయాలన్నారు.విద్య,వైద్యం ఉద్యోగ పరంగా బీసీలకు తగిన న్యాయం జరగాలని,బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని,ఎస్సీ ఎస్టీ చట్టం లాగా బీసీలకు భద్రత చట్టం తేవాలని కోరడం జరిగింది.బీసీలకు చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి,బీసీ సంక్షేమ సంఘం జనగామ కార్యదర్శి గుర్రాల సురేష్ ముదిరాజ్,జనగాం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పండుగా హరీష్,ఉపాధ్యక్షులు నిమ్మల కుమార్,జనగాం జిల్లా బీసీ నాయకులు మేకల నటరాజ్ యాదవ్,మారబోయిన శ్రీనివాస్ యాదవ్,భాస్కర్,సిహెచ్ నాగేష్, శ్రీకాంత్,సాంబరాజు యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జీడికల్ బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాటు

## భక్తుల వసతుల కల్పన మెరుగుకు చర్యలు తీసుకుంటాం

## స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలంలోని జీడికల్ లో నిర్వహించే శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని లింగాల ఘన్పూర్ మండలంలో గుట్ట పై ఉన్న జీడికల్ శివాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలిపారు.జీడికల్ గుట్టపై వెలసిన శివాలయం ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ అత్యంత పురాతన దేవాలయం గా పేర్కొన్నారు.నవంబర్ 14వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే శ్రీరామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా ఏర్పాట్లు చేపడతామన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు,తాగునీరు,మరుగుదొడ్లు సౌకర్యాలు,మహిళలకు ప్రత్యేక భద్రత కల్పిస్తామన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా తో పాటు,పోలీస్ వారిచే భద్రత కు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు,వైద్య శిబిరములు నిర్వహణ,108 వాహనం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ... సంబంధిత అధికారులు సంయుక్తంగా పర్యవేక్షించి ఏర్పాట్లు చేపడతారన్నారు.బస్సు సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయిస్తామన్నారు.బ్రహ్మోత్సవాల కాలంలో నిరంతరంగా పర్యవేక్షణ ఉంటుందని,పరిశుభ్రత కొరకు అదనంగా శానిటేషన్ వర్కర్స్ ను ఏర్పాటు చేసి పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు.ఈ సమావేశంలో జనగామ ఆర్డీవో గోపి రామ్,ఏసిపి బీమ్ శర్మ,పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ అధికారి వేణు మాధవ్,జిల్లా పంచాయతీ అధికారి స్వరూప,జిల్లా వైద్య శాఖ అధికారి కే.మల్లికార్జున్ రావు,దేవాదాయ శాఖ ఈవో లు వంశీ,రాములు, అర్చకులు భార్గవాచార్య,ఎక్స్ చైర్మన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అలంకారాలకే పరిమితమైన

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## మండల బిజెపి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పొనగంటి గౌతమ్ రాజ్





**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**

మల్యాల మండల వ్యాప్తంగా హడావిడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడుస్తున్న ధాన్యం కొనుగోలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.రిబ్బన్ కటింగ్ లకే పరిమితమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలు అయ్యాయని బిజెపి కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి పొనగంటి గౌతమ్ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి పండించిన పంట కొనడానికి ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాట్లు సరిగా లేనందున రోడ్డుపైన వడ్లు వర్షానికి తడుస్తున్నాయని రైతు పరిస్థితి అద్వానంగా మారిందని రోలు పోయి రోకలికి చెప్పుకున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పటికైనా ప్రభుత్వం వడ్లు కొనకపోతే రెండు రోజుల్లో బిజెపి పక్షాన ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చిన్నారి వైద్య సహాయంకు ఒకలక్ష ముప్పై ఐదు వేల రూపాయల

# ఎల్.ఓ.సీ అందజేసిన ఎమ్మెల్యే

# డా.సంజయ్ కుమార్

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 02:

రాయికల్ మండలలోని భూపతి పూర్ గ్రామానికి చెందిన మంత్రి రాజ్ కుమార్ కొడుకు మంత్రి హనీశ్విత్ (7) గుండెలో హెూల్ సమస్యతో భాద పడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని,ఆర్థిక స్థితిని పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం ఒక లక్ష ముప్పై ఐదు వేల రూపాయల ఎల్.ఓ.సీ ని శనివారం హనిశ్విత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నివాసంలో జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ అందజేశారు.ఎల్.ఓ.సీ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి హనీశ్విత్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి,లక్ష్మణ్, మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయం లో

# కార్తీక దీపోత్సవం

**మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి**




జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట గ్రామం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం పర్వదినం సందర్భంగా శనివారం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహంచారు.ఈ కార్యక్రమంలో భక్తులు మరియు వేద పాఠశాల విద్యార్థులు కార్య నిర్వహణ అధికారి, ఆలయ పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి అభిషేక మండపం నందు దీపారాదన చేసి మహిళా భక్తులకు వాయినం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా దేవస్థానం వాయిద్యకారుడు శ్రీ నీలకంఠం స్వామివారి భజన నిర్వహించినారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలు కార్తీకమాసం చివరి వరకు నిర్వహించబడతాయని కార్యనిర్వహణ అధికారి రామ కృష్ణ రావు తెలిపారు.

## మినీ అంగన్ వాడి నూతన బిల్డింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మనసాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

పినపాక మండలం పొట్లపల్లి గ్రామపంచాయితీ గడ్డిగూడెం గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ వారు10 లక్షల అంచనా వ్యాయంతో నిర్మించిన మినీ అంగన్వాడి నూతన బిల్డింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం సన్మానించారు వారు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా కృషి చేస్తామని, ఏ సమస్య ఉన్న నేరుగా తమ దృష్టికి తేవాలని





తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు

ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వెన్న ఈశ్వరప్ప




మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 2 మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మరి కృష్ణయ్య వారం రోజుల క్రితం మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని అధైర్యపడవద్దని మన వెన్నచెడ్ గ్రామ వాస్తవ్యులు సేవా రత్న బిజెపి ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆదేశాల మేరకు రెడ్డిపల్లి బిజెపి యువ నాయకుడు బోయిని కృష్ణయ్య. గ్రామ బిజెపి కార్యకర్తల ద్వారా కమ్మరి కృష్ణయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో. కమ్మరి నరసింహులు, ఆటో చెన్నప్ప, పిట్ల శ్రీను, బోడి శ్రీనివాస్, చాపలి అంజిలయ్య, గాజుల రమేష్, కొత్త జగన్, మాలే గణేష్, మరియు కుటుంబ సభ్యులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న మెదక్

# ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్.

మన సాక్షి గొంతుక (పాపన్నపేట)



మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రం లో కూలిగా పనికి వచ్చిన బీహార్ రాష్ట్రము మధ్యపూర్ జిల్లా పార్వతీపూర్ కు చెందిన ముఖేష్ క్షనీకావేశం లో ఆత్మహత్య చేసుకొని మరణించగా ఇట్టి విషయం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ గారి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మృతిని భార్య పూల్ కుమారి కి 25,000 రూపాయలు అందజేశారు, మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప, పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందు నాయక్ జిల్లా మైనార్టీ నాయకులు ఎండి కలిమియా, కుర్తివాడ మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్, నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జెఎసిఎన్నిక.



## ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్లు బడ్జెట్ కేటాయించాలి.

మన సాక్షి గొంతుక (పాపన్నపేట)

మండల కేంద్రమైన పాపన్నపేటలో మెదక్ జిల్లా ఆటో డ్రైవర్స్యూనియన్ జేఏసీ,రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్ ఆధ్వర్యంలో పాపన్నపేటలో, మెదక్ జిల్లా ఇంచార్జ్ బుడగల సాయిలు జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది, మెదక్ జిల్లా ఆటో డ్రైవర్ అసోసియేషన్ జేఏసీ ఆటో యూనియన్ %జీూజ% అధ్యక్షులు గా ఎండి జఫిరుద్దీన్ ను ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షునిగా, రాజేందర్ ను ఎన్నుకోవడం జరిగింది, ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్ పథకంతో ఎంతోమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆత్మహత్యలు చేసుకున్న ఆటోడ్రైవర్ కుటుంబాలకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు ఎండి బిలాల్ ప్రధాన కార్యదర్శిరాకేష్, పాపన్నపేట మండల ఉపాధ్యక్షులుయాదగిరి,వడ్ల దుర్గేష్ కోశాధికారి మల్యాద్రి అధికార ఈరోల ప్రతినిధి దాసు కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ దాసు నవీన్ సాయిలు, కిరణ్ కుమార్ ఎల్లం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు, రాజా గౌడ్, బాబర్ భాయ్, అజయ్ కుమార్, తదితరులు పాలనగొన్నారు

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా

## విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జిల్లా దీపారాణి

**మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 02 :**



జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన జిల్లా దీపారాణి ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగానియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ శనివారం నియమాక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జిల్లా దీపారాణీ మాట్లాడుతూ..పద్మశాలి మహిళల సంక్షేమానికి , చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పద్మశాలీ నాయకులు వాసం భూమానందం , రుద్ర శ్రీనివాస్, గుంటుక ప్రసాద్ తో పాటు రాష్ట్ర , జిల్లా , పట్టణ , మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వర్గీకరణ అమలు చేయకపోతే

# ప్రభుత్వన్నీ భూ స్థాపితం చేస్తాం

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో బచ్చన్నపేట మండల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ. వేల్పుల సూరన్న కాపు. బొడ్డు దయాకర్ మాదిగ బొర్రా బిక్షపతి మాదిగ పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు నిండు అసెంబ్లీలో మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ధర్మాసనం ఎస్సీల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయాలని తీర్పుఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశం లో నే మొదటి రాష్ట్రం గా వర్గీకరణ ను అమలు చేస్తామని ప్రకటించి ఎస్సీ వర్గీకరణ ప్రకారం విద్య ఉద్యోగ రంగాల్లో అమలు చేసి మాదిగలకు న్యాయం చేస్తామని ప్రకటించి %ాఎ% వర్గీకరణ లేకుండా డీఎస్సీ టీచర్ ఉద్యోగాలు 11.062 పోస్టులను ఉద్యోగ భర్తీ చేసి మాదిగలకు మోసం చేయడం జరిగింది. వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యోగ భర్తీ ని నిలిపివేయాలని లేని పక్షంలో డిసెంబర్ 21న మాదిగల ధర్మ యుద్ధ మహా సభ ను నిర్వహిస్తమని హెచ్చరిస్తున్నం. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కొయ్యడా మల్లేష్ మాదిగ,ఎమ్మెస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ,అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యదర్శి అల్వాల రాజు మాదిగ ఎం ఎస్ ఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు గందమల్ల ఉదయ్ మాదిగ, ఎం ఎస్ పిజిల్లా నాయకులు పాకాల కుమారస్వామి,నల్ల అంజయ్య , తదితరులు పాల్గొన్నారు

